1938



—: కుబేరా ఫిలిమ్సు వారి :—




# భక్త మార్కండేయ

(తెలుగు)

డైరెక్టరు:—నారాయణమూర్తి, బి. ఏ.

తారాగణము:
- జి. యన్. స్వామి ... మార్కండేయ
- వి. గగ్గయ్య ... యమధర్మరాజు

## న్యూ టాకీస్ డిస్ట్రిబ్యూటర్స్,

హెడ్డాఫీసు: నెల్లూరు. బ్రాంచి: విజయవాడ, గుంతకల్లు.

## —♦ కథా సంగ్రహము ♦—

మృకండమరుద్వతులను మునిదంపతులు కలకాలము సంతానములేక కడకు నారదుని యుపదేశమున పరమశివునిగూర్చి తపమాచరించి సుపుత్రవరమును బడసిరి. కాని యా శిశువునకు బ్రహ్మ పదునారేండ్ల యాయుర్దాయమును మాత్రమే యొసంగెను.

మార్కండేయుడు బాల్యమునుండియు శివభక్తి తత్పరుడై యుండుట గాంచి మెచ్చి నారదుడా వృత్తాంతమును పార్వతి కెరింగింప నామె భిక్షుకి వేషమున మార్కండేయుని చిరంజీవిగ దీవించెను.

తన కుమారుని యల్పాయుర్దాయ విషయమును భరద్వాజుని వలన నెరింగి మృకండముని తన హృదయ సంతాపము నోర్వలేక తద్విషయమును భార్య కెరింగించెను. లేకలేక కలిగిన తన యేకైక పుత్రునికి రానున్న మరణ వృత్తాంతమును వినినంతనే మరుద్వతియొక్క మాతృహృదయము దుఃఖతరంగితమై సంక్షుభితమయ్యెను. జననీజనకుల మనోవ్యధను గ్రహించినవాడై మార్కండేయుడు వారల సంతాప కారణమును దెలుప తనతల్లిని పలువిధముల నిర్బంధించెను. మరుద్వతి హృదయ భారమును భరింపజాలక నున్నటులుండి యొకతూరి మార్కండేయునికి తమ విచార కారణమును వెలిబుచ్చెను.

మార్కండేయుడు శివునిగూర్చి తపమాచరించుటకై వనమునకేగుటకనుజ్ఞ యిమ్మని తలిదండ్రులను గోరగా, వారలు పుత్రవియోగ దుఃఖమును నోర్వలేక యందులకు నిరాకరించిరి

ఒక నడిరేయి మార్కండేయుడు, నిద్రాపరవశులై యుండిన తలిదండ్రులకు భక్తితో ప్రణమిల్లి పరమశివుని కృప బడయుటకై తపోవనికి బయల్వెడలెను.

మరుద్వతి పుత్రవియోగ దుఃఖముచే కుంగి కృశించి వ్యాధిగ్రస్తయై తుదకున్మాదినియై ఒక నడిరేయి. యిల్లువీడి "కొడుకా, కొడుకా" యని యరచుచు నడికానల దిమ్మరుచుండెను.

తర్వాత మృత్యువును జయింపవలెనను మార్కండేయుని దృఢసంకల్పము—విధివిధానమును నిర్వర్తింపవలెనను యముని పట్టుదల—భక్తుడెన్నడు కర్మసూత్రనిబద్ధుడు కాడను ధర్మసూత్రమును నిర్వచింప నారదుడాడిన విచిత్ర ప్రహసనము—ఇంకా యెన్నెన్నో విశేషాంశములు గలవు

—

## ★ పాటలు - పద్యాలు ★

### నాందీ — బేహాగ్ ఆదితాళము

ప॥ జై జై జై జై కాశీపురవిహార !
అ॥ ఓంకారా కారధీర గంబీరా కుబేరసఖా॥ జై॥
చ॥ లోకేశా కైలాస నిలయా
శ్రీ కాళీ లోలాక్షీప్రియా
విశ్వేశా మాంపాలయ
హే శంభో ప్రేమాలయ॥ జై

### మాండ్ జిల్లా-త్రితాల్

ప॥ సుతునకు మాతా పితృశుశ్రూషా
సుగుణములకు మణిభూషా॥ సుతు॥
అ॥ పితృపదసేవా మతియౌ సుతుడే
సతతజయోన్నతుడౌ......॥ సుతు॥
చ॥ గురుజనసేవాసుగతికి త్రోవా
గురుపరిచర్యా విశ్వసపర్యా
గురుపదభక్తీ జీవం ముక్తీ
హర హర గౌరీవరశివశంభో॥ సుతు॥

ఉ॥ ప్రాణిచయమ్మిహమ్మున బరమ్మున సౌఖ్యమునంద
హేతువై మానిని ప్రేమవల్లికకు మంజుల దివ్యవనీ ప్రసూనమై
లేనగవుల్ వెలార్చి శిశులీలజగంబు భ్రమింపజేయు
సంతానమనుగ్రహించి ననుధన్యనుజేయవె సర్వమంగళా॥

### మాల్‌కోస్ - త్రితాల్

ప॥ ఆనంద జలధిని తేలన్ రారే॥ ఆ॥
అ॥ ఆర్తితీరి సుఖమందన్ లేరే॥ ఆ॥
చ॥ యుక్తకాలజలదోదయ శ్రీయై
భక్తాకాంక్షా ప్రారంభుండై
నిత్యసత్యఫల నిక్షేపంబై
నెలతతో శివుడదెనిల్చెన్ గాదే॥ ఆ॥
చ॥ అతిసులభ ప్రసన్నుడు దయానిధిశంభుడు
లోకమాత పార్వతి పతికంటె వేగతులవత్సల

తారసపూర్ణచిత్త యాశ్రితుల కభీష్టసత్ఫలసమృద్ధి
ఘటింపగ నా పురాణదంపతులు సమర్థులీవును
తపంబునవారల మెప్పుబొందుమా॥

## దేశి - త్రితాల్

ప॥ ప్రణవాధేయా భావామేయా
అణోరణీయా మహతోమహీయా ప్ర॥
అ॥ సగుణాకారా సాధువిచారా
నిగమవిహారా నిఖిలాధారా॥ ప్ర॥
చ॥ కరసారంగా కరిచర్మాంగా కరుణాపాంగా వరశివలింగ
హరహర గిరిజా వరశివశంభో పరిపాలయమాం పరమోదారా ॥ప్ర॥

## సూర్‌దాస్ మలహార్ - త్రితాల్

ప॥ సమయమిది వేంచేయ సకల జగదీశా ప్రభాతా॥ సమ॥
అ॥ వనదేవతావతుల్ ప్రణయాను లీలాలసలై
కైలాసవాసా పూసరులన్ గొనికొలిచి రివిగోకైసేయ సమ॥
ఉ॥ ఎంతయుమాయక ప్రకృతి యీ మునిజాతి రవంతకోర్కె
కొండంత తపమ్ము నాకు తగునట్లు వరంబిడ, దేవజాతి
కత్యంతము కన్నగట్టు, నెదురై అలయింతురు వారి నేను
రక్షింతు, సురాళి ఖేదపడు ఎందుకు వచ్చినబాధ పార్వతీ॥
గీ॥ ధాత్రిని పవిత్రమైనది పుత్రవాంఛ
శాంతులు కడుపారగన్నట్టి సుతులు మనకు
కోరికను మించియొసగెడు గుణమువీది
వానిబాగ్యమ్ము మీ చూపులోని మహిమ॥

## భూప్ - త్రితాల్

ప॥ ధాతా వేదవిధాతా కమలభవా
జ్ఞానానందమయాత్మా॥ ధాతా॥
అ॥ సకలచరాచర భువనకృతీ
చతురానన సత్వగుణాంకా॥ ధాతా॥
చ॥ భూతభావన మునిజనవినుతా
పూతహృదయ లోకేశా॥ ధాతా॥
గీ॥ వారు శివభక్తులు ఆ సుకుమారకుండు
మెంతయు ప్రియుండు గౌరీ మహేశ్వరులకు



నీవువానిని కల్పాంతజీవిజేయ
సకల బ్రహ్మాండముల్ సంతసిల్లు॥
ఉ॥ అత్రిముఖాని కార్యముల నట్టిటుసేయగ నేల
అందు యేమాత్రము లోటుపాటయిన మానముపోవును
వారి జన్మనక్షత్రముబట్టి వారి గతకర్మము బట్టియు
వారి యాయువున్ పాత్రతయున్ తగున్ మనకు పాక్షికబుద్ధి
యదేల నారదా..................

## హిం - తోడి _ ఆదితాళము

ప॥ పాలయశంభో పాలయమాం
బాలసుధాకర మౌళీకపాలి॥ పాల॥
అ॥ వరకరుణాకర ఫణిపతిహారా
పరమ సదాశివ పరమోదారా॥ పాల॥

## దేశి - దాద్రా

ప॥ కోర్కెనరశినావే కొమరునొసగినావే॥ కోర్కె॥
అ॥ కోర్కెనరసినావే పరాత్పరుడవునీవే
భక్తావనుడవుగావే............ కోర్కె॥
చ॥ పున్నామ నరకమునుబాపి మోదమునిడినావే
జన్మమిది ధన్యమే మహానందపరిపూర్ణము కోర్కె॥

## దుర్గ - త్రితాల్

ప॥ రారనాసుకుమార తనయ రారశశివదనా॥ రార॥
అ॥ ముద్దులమోముపై ముంగురులాడన్
మొలనుపూసలు మొరసియాడగ॥ రార॥
చ॥ చిన్నబంగరు చిలుకరారా నన్నుగన్నయ్య నామనోరథ
ఫలమారారా నా నిధానమ నగవులొలుకగ॥ రార॥

## కాఫీ - త్రితాల్

ప॥ జయశివశంకర జయపరమేశా
జయమంగళహారతి గైకొనుమా॥ జయ॥
అ॥ పరమశివమా బాలకునకు నీ
వరకటాక్షమే చిరపరిరక్షా॥ జయ॥
చ॥ పరమాయుష్యము దరపై
చిర, పరమాయుష్యము దరపై

గురుతపోమహిమ మునివరసుతునకు
గిరిసుతాహృదయ రమణా
హిమగిరి సుతాహృదయ రమణా
వరములొసగుమా హరశివశంభో......॥ జయ॥

గీ॥ భక్తులెల్ల వేల్పు గొల్చుచు వదనమందు
సుప్రసన్నతగని కడున్ జొక్కునట్లు
యెంతయానంద భాగ్యమ్ము నెనయుతల్లి
సుతునిసుకుమార సుందరస్మితముగాంచి

## సురట్ - త్రితాల్

ప॥ తల్లీగౌరీదేవీ మాతల్లీగౌరీదేవీ నీ చల్లనిచూపుల గనుమా
బాలకు...............॥ తల్లీ॥
అ॥ శివనీదేఅభిరక్ష మాచిరంజీవికదియేభిక్ష
శంకరభక్తవశంకరభవమా యంకురమునికిమ్మా! బ్రహ్మయువు
భవ్యకళాసౌభాగ్యములన్ పంచభూతములు బాలకు నేలగ తల్లీ॥
సీ॥ అగ్నికుండంబున హాహారవంబుల
నంగలార్చెడు వాడె హంతకుండు
సలసలకాగెడు చమురు లోపలవ్రేగి
కొట్టాడుకొనువాడె కూటసాక్షి
కరకురంపంబున పరపరగోయగా
లబోదిబోయనువాడె లంచగొండి
ముండ్లకంపంబున మోద నేడ్చెడివారె
వ్యభిచారవృత్తిని బరగువారు
చటులభీకర సర్పదంష్ట్రములజిక్కి
కసిమసంగెడువారల గాంచినావె
గానుగులబడి రక్తముగ్రక్కుకొనుచు
బాధలనుపడుచునున్నారు పాపకోటి

## దుర్గ = ఖండజాతి - ధృవతాళం

ప॥ నీవేగా శరణమునాకు నిఖిలేశా ఈశా కైలాసవాస నీ॥
అ॥ దేవాప్రియమలరా నీదౌ పదభక్తున్ మను పారాలేరాకృపతో నీ॥

## గౌడ్ సారంగ్ - దాద్రా (ఏక్తాల్)

ప॥ సముదార ప్రేమసాగ రాహరాధీరా సముదా॥



అ॥ విమలోజ్వల ప్రేమసార శంకరహర నాగహార
విశ్వవినుత హేభయాహరాహరాధీర............ సమ॥

## మాండు - త్రిశ

ప॥ పరమశివా కృపగనవా...............॥ ప॥
అ॥ వరమిడవా దేవదేవ..............॥ ప॥
చ॥ హేఅభవా మొరవినరా వేగరావా ప్రేమబ్రోవ.........॥ వర॥

## బేహాగ్ - రూపకతాళం

ప॥ పరాత్పరా గిరీశ మొరవినవా
మరచితివె సమయమునకు పరశివ కృపగనవా.........॥ పరాత్ప॥
అ॥ విపన్న జనకృపానుమతివని గదా నినుసదా మదినెరనమ్మితివరదా
మనసు కరుగదిది బిరుదా............॥ పరా॥
చ॥ నీచరణంబేశరణము నీ రజభవనుతచరణా నఖిలభువనభవనా
నెపము వెదకి విడనవునా...........॥ పరా॥
మ॥ హరుచంపంబున విష్ణునట్లు కరుణాయ తైకచిత్తుండు
నా బిరుదంబూనుదు నేని తల్లియొడిలో బిడ్డం విడందీయు
తెంపరినెటౌదును భార్యపక్క పతిభావన్ నేనుశక్తుండ నే
కరమున్ బాపులశిక్ష సేయగల దక్షత్వంబు నాకుండు నే॥

## మాండు — త్రితాల్

సాకీ॥ మాయకాయంబె మేటిగుడిరా
దానిలోనున్న నీవె దేవుడవుగా
ప॥ గుడిలోని గంటమ్రోగించి గురుబోధ జ్యోతివెలిగించి
గజదొంగలారుగుర బలియిడరా నిజకర్మపాశములవిడరా
సాకీ॥ తెరమీది బొమ్మలాటా
జగమిది బూటకములకు మూటా
అ॥ సత్యము శివ మొకటేరా శివసత్యానందమయ మదిగోరా॥

## భీంపలాస్ - త్రితాల్

ప॥ పరమేశ్వర హరహరగిరిజావర సురవరనుతపద సరసీరుహ వర॥
అ॥ మురహరశర శశధరమకుటా కరుణాకర సురగాంగజటా...॥ పర॥
చ॥ శివశంకర స్మరహరవరదా భవతారక పావనచరణాభువనాధిప
పుంగవతురగా పురగాధిప కంకణ పురదమనా॥ పర॥

## భీంపలాస్ - త్రితాల్

ప॥ కేళికోపవన లతావితానము
కిసలయ సుమమయమై చెలువమరె॥ కేళి॥
అ॥ సురలతాగ సుమపరాగములతో
సురభిళమైకడు సొగసె నలుదిశలు॥ కేళి॥
చ॥ విశ్వలోకనయనోత్సవశోభా విభవానుభావమున జగతిన్
సకలభూతమయు సాక్షాల్లీలా ముకురంబనంగ ప్రకృతికొమరారె॥ కేళి॥
గీ॥ తావకీనకటాక్ష సుధాస్రవంతి
వెల్లివిరిసెడు చోటులన్ వెలుగుతల్లి
అన్యదైవతముల దుర్మాధికార
కుటిలతరహించు నెడల చీకటిమడంబ॥
ఉ॥ ఆలరిబ్రహ్మవ్రాత యెటులారటపెట్టిన పూర్వకర్మయే
లీల బలాత్కరించిన నిలింపుల గుంపులెదిర్చి యెంతయా
భీలతగొన్న నేమి జయభేరి ధ్వనింపగజేయు భక్తియేవేళ
నసాధ్యమంచు ప్రభవిల్లునె భక్తునకెందు నారదా॥

## సరభైరవి = ఆదితాళము

ప॥ దేవంభజరేశివం శంకరం దేవ॥ దేవం॥
అ॥ దేవం త్రిపురవరదానం శ్రితనిహితభావం
భూవనచయజీవం సదాదేవ॥ దేవం॥
చ॥ ధీరంచల దురగహారం దురితపరిహారం
జటా సముదారం సదాదేవ॥ దేవం॥

## జోన్‌పురి - త్రితాల్

ప॥ జీవాకొరగామరా బ్రతుకిక॥ జీవా॥
అ॥ కలలోనిదీ యిలభోగలీలా
వలలోని చిలుకా కులుకేటి కేమాయ॥ జీవా॥
చ॥ హరిపాదరాజీవమే జీవా
స్మరియింపుమా స్థిరయోగివై పెరచింతలేల నిరపాయ
మౌ మాయ॥ జీవా॥
ఉ॥ శాంతముగా తటస్థముగ సాగెడు జీవితయాత్ర నీకుజే
సంతతికై ఘటించెను విచారము తానెవరమ్మ నిచ్చి



మాచింతనుబాపె నింతటనె చిచ్చరపిడ్గు విధానఘోర
వృత్తాంతముతోడ మమ్ముల హతాశులజేయగ నేమిపాపమో॥
కం॥ అదితమోనిబిడ మహత్తమాగాధ
మదిమహవార్త దురాలోకబిలము
ప్రళయమృత్యు గభీరవదనగహ్వరము
దీపించి మనలకు తెరువగా తరమ॥
ఉ॥ కాలముడప్పినాడు శుభకర్మమహోశుని కూర్మివ్యర్థమై
ఆలరి బ్రహ్మవ్రాతయె యదార్థముగా నగునేని యీ మెయే
లీలను తాళుకోగలదు ఆలీ కమబద్ధమభావ్యమిా
మహోల్లీలము నాతలంపు కబళించెడు నేటికి మాటిమాటికిన్॥

## నందీశ్వరి = అదితాళము - త్రితాల్

ప॥ బేలావృధాభీతియేల నే
మన ఖర్మఫలమే-మనతోడునీడ బేలా॥
అ॥ జగతియేవిషాద స్వప్నగాధగాదె విలయనార్థిలోనే
జనుల జీవయాత్ర॥ బేలా॥

## కాళింగడ = త్రితాల్

ప॥ ఇదియాజననీ భవదీయకృపా
లోకమాతానీదౌ ప్రసాదమే యిదియా॥ యిది॥
అ॥ యిదియే వరమా యిదియేఫలమా నాపాపము చెపుమా
యమ్మా...॥ ఇదియా॥

## అఠాణా - త్రితాల్

ప॥ దేవశ్రీహరాం దివ్యసుందరా॥ దేవ॥
అ॥ నీవె దిక్కుగా నీవె మ్రొక్కుగా
భావవీధినించె పల్వరింతురా॥ దేవ॥
చ॥ నీకటాక్షమే నాకుజీవనమా
నీకరాబ్జమే లోకపావనమా॥ దేవ॥

## మాయగౌళ — ఆది

ప॥ పయివాడ నాపాలింపా
అ॥ భారమంతయూ నీదేగా
చ॥ తల్లిదండ్రులూ వేసారీ తమితోడగుంది తాపమందగా తనయుండనై
యేరీతిగన్ గనజాలుదు గౌరీనాథా॥ పయి॥

## మాండ్ జిల్లా - త్రితాల్

ప॥ ఇంతేగా జీవయాత్ర
అంతమాయెప్పుడో యెటనో॥ ఇంతే॥
అ॥ మాయమాతృటిలో జగమేమాతయెవరో భ్రాంతయెవరో మృత్యు
వేవిడనాడనిదై మ్రింగుగా తరిలోనారా ఆహాలోకమా సుఖమా
లీలయానో ఖేలయానో ప్రాణికీ బ్రతుకే ఘనమా
పాటింపభ్రమయే జీవనమానారా॥ ఇంతే॥

(బాలురందరు)

సురగణనుతగుణనాగహార భూషణా కరుణా భరణా
పరమశివా హరహరహరశంభో అఖిలశ్రీకర నిరుపమవరఫలదా॥
సీ॥ సురలకే తెలియదు నరులకు తరమానె
పరికించి తెలయగా బ్రహ్మవ్రాత
బ్రహ్మపదార్థవత్సరములాయు విచ్చో
దానికై యింతసంతాపమేల
యెండుటాకువిధాన యెప్పుడో రాలిపోవునెగాని
మేను నిల్వనదిగాదు
తప్పనిసరిగ కాదగ్గ ఆపాటు నేడైన నేమింక
రేపైన నేమి
గీ॥ ఒకరికిసిరమ్మ నసిరమొకరికానె
బ్రతుకిదెల్లరకున్ బరిమితమాగాక
పుట్టువునకును మృతితోడ బుట్టువగుట
యరసి యుడంపిప నేల మహాత్ములార॥

## భైరవి - త్రితాల్

ప॥ కావరావ దేవదేవ కరుణకేతనా॥ కావ॥
అ॥ విశ్వలోకా జీవలేవా వెరపు దీర్పవుగా నాయీ
వెరపుదీర్పవుగా॥ కావ॥
చ॥ పలుకవా నాపాపమేమి భక్తరక్షా పారిజాత॥ కావ॥

## భూప్‌మిశ్ర - త్రితాల్

ప॥ దేవాదిదేవ కావరావ॥ దేవా॥
అ॥ జీవాజీవా మీవేకావా॥ దేవా॥
చ॥ అభవారావా అభయామీవా



శుభవిభావా శూలీనాపాలీ॥ దేవా॥
నీవేగతిరా నిఖిలాధారా దేవా॥
నామొరవినవా సోమకళాధర॥

## దుర్గ - ఖండజాతి ధ్రువతాళము

నీవేగాశరణము నాకు నిఖిలేశా యీశా కైలాసవాస॥ నీవే॥
దేవాప్రియమలరా నీదాపద భక్తున్ మనుపన్ రావేరాకృపతో॥ నీ॥

## ముఖారి - ఖండజాతి త్రిపుట తాళం

ప॥ హాకొడుకా నడుకానలలో యెటులున్నావో యేమైనావో॥ హా॥
అ॥ నాకలయే నిజమానా నాతండ్రీ
నినుగను భాగ్యంబేలేదా॥ హా॥
చ॥ ఆ విధివ్రాతకు మారేలేదా నాతల్లీ జగదంబా నీవరభిక్షా
దానమిదేనా నిష్ఫలమానాదేవి గౌరీ॥ హా॥

## సోహినీ - త్రితాల్

ప॥ ఘోరవిధినియతి అవమతిబడగా ధీరుడొకవటుడా
ప్రతిఘటకు॥ ఘోర॥
అ॥ ప్రళయదండధరునిలోపంతమా భళిరమృతిగడచి
బ్రతుకగాగోరి॥ ఘోర॥
చర॥ భీరులారవిఫలులై తిరిగిరా నరాళి సురాద్యసురాళినగరి
కరాళగతిముని తనయునసుచయము గొనియడపుడడ
మను శరణనినవిడ॥ ఘోర॥

## మోహన - ఆదితాళము

ప॥ బ్రతికెడవా శతమతీ గడచి
విధివిరోధముగ చిరంబుధరపై॥ బ్రతి॥
అ॥ కర్మనియతిచెడ ధర్మము వెలిగా
తగవరియై నినుగాచునె పశుపతి॥ బ్రతి॥
చ॥ నీయవినయమిక సయిపనురా అసువుల వెసదిగిచెడ పొగరణంగ
సశివలింగముగ నాకాలభయద పాశమిదిగొ వెనచెద॥ బ్రతి॥
మ॥ కనులంగప్పెను నీకు దుర్మదమహాగాఢాంధకారంబు
నీతను నాపాదశిరమ్ము చేర్పడియె, నుద్యద్గర్వరోగంబుచే
మనముద్యోగపిశాచఘోరనటనా మాలిన్యదౌర్జన్యమై
విని పాతమ్మును బొందె నీబ్రతుకు నిర్భేదింతు నైవస్వతా॥

## PICTURES UNDER DISTRIBUTION.

**Telugu**

1. Bhakta Markandeya.
2. Mohini Rukmangada.
3. Bhagyalakshmi. (Andhra & Northern India)
4. Deenabandhu.
5. Usha.
6. Tara Sasankam.
7. Barrister Parvatisam etc. (Ceeded & Nizam only)

**Hindi** (Class)

1. Pratigya
2. Fashion.
3. Mujrim. (Andhra only)
4. Bhai Chara do
5. Ban Phool. do
6. Sawan. do
7. Bisvi Sadi do
8. Bindiya. do
9. Saraike Bahar. do

**Hindi** (Stunts).

1. Beda Parr.
2. Cyclewali.
3. Veera Kesari.
4. Veera Bala.
5. Muquable.
6. Vasant Bengalee.
7. Love Marriage.
8. Prisoner's Wife
9. Jwala
10. Laheri Cameraman.
11. Bhedi Kumar.
12. Kashmir-Ki-Kali (Andhra only).

**Tamil**

1. Rukmangadan
2. Jai Bharathi (Stunt)
3. Pucca Rowdy do
4. Thai Nad or Bharata Desamu do

**NEW TALKIE DISTRIBUTORS, H. O. NELLORE.**

*Branches;* **Gandhinagaram, Bezwada & Guntakal.**

**AWAIT NEW RELEASE.**